● ప్రధాన రహదారి పక్కన మురుగు నీరు

ప్రధాన రహదారి పక్కన పేరుకుపోయిన మురుగునీరు, చెత్త

మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా సమీపంలోని రహదారి పక్కనే మురుగు నీరు, పేరుకపోయిన చెత్తతో దుర్వాసన వెదజల్లుతున్న అధికారులకు పట్టించుకోవడం లేదని నివాస గృహాల వాసులు అంటున్నారు. దానికి ముందు మీ సేవ కేంద్రం దగ్గరలోనే రెండు టిఫిన్ సెంటర్లు ఉన్నాయి. ఆ మురుగు నీటిలో చెత్త, దుర్వాసనతో పాటు దోమలు వీరతాండవం చేస్తున్నాయి. ఈ దుర్వాసనతో చుట్టూపక్కల ఇండ్ల వారు, మీసేవ కేంద్రానికి, టిఫిన్ సెంటర్‌కు వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దానిని తొలగించాలని కోరుతున్నారు.

-పెంచికల్ పేట్, ఫిబ్రవరి 5

ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలి

● కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5 : ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగజ్‌నగర్‌కు చెందిన అడ్డగుట్ట సతీశ్‌కుమార్ దివ్యాంగుల పింఛన్ పొందానని, సదరం సర్టిఫికెట్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకోగా సున్న శాతంగా ధ్రువీకరించారని దానిని సవరించి తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరాడు. రెబ్బెన, కాగజ్‌నగర్ మండలాలకు చెందిన కార్నాధం సత్తక్క, పిర్సింగుల శకుంతల తమ తాతల నుంచి వచ్చిన ఆస్తిని తమకు తెలియకుండా వేరే వ్యక్తులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని దరఖాస్తు అందజేశారు. వాంకిడి మండలం సడక్‌గూడ గ్రామానికి చెందిన షేక్ షకీలబి నిరుపేద అయిన తనకు నిలిపివేసిన రేషన్ కార్డును పునః ప్రారంభించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కౌటాల మండలం సదాశివపేట గ్రామానికి చెందిన సిడాం రామారావ్ తన పేరిట రిజిస్ట్రేషన్ కావాల్సిన భూమిని తన కుమారులు అక్రమంగా తమ పేరిట చేసుకున్నారని, తనకు తన కుమారుల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్‌కు చెందిన వనితారాణి తాను డిగ్రీ పూర్తి చేశానని, తన భర్త అనారోగ్య కారణాలతో పిల్లల పోషణ భారంగా ఉందని, తనకు ఉపాధి కల్పించాలని కోరారు. చింతలమానేపల్లి మండలం రణవల్లి గ్రామానికి చెందిన ఎం. అస్మినా తనకు 90 శాతం మూగ, చెవిటి వికలాంగత్వం ఉందని, పెంచికల్ పేట మండలం జాంబాయిగూడ గ్రామానికి చెందిన దరి వెంకటేశ్ తన కుడి కన్ను 100 శాతం కనబడదని, గతంలో నిర్వహించిన సదరం శిబిరంలో సున్న శాతంగా నమోదు చేయడంతో తాము పింఛన్ నష్టపోతున్నామని, తమకు సదరం సర్టిఫికెట్ జారీ చేసి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ వేర్వేరుగా దరఖాస్తు అందజేశారు. జిల్లా కేంద్రంలోని రాజంపేటకు చెందిన కాలనీవాసులు వీధి దీపాలు, మురుగు కాల్వలు, సరైన రోడ్లు లేక అవస్థలు పడుతున్నామని సమస్య పరిష్కరించాలని అర్జి పెట్టుకున్నారు. రెబ్బెన మండలం చిలుకమారిగూడ గ్రామానికి చెందిన ఎర్రవోతుల శంకరయ్య తమ తండ్రి పేరిట గ్రామ శివారులో భూమి ఉందని, వివరాలు ఆన్‌లైన్ చేయు సమయంలో ఇతరుల పేరిట నమోదు చేశారని, సవరించి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధర్మరాజు-పోతరాజు ఉత్సవాలు

ధర్మరాజు ఆలయంలో సామూహిక పూజలు చేస్తున్న ఆదివాసీలు

కెరమెరి, జనవరి 5 : ఉత్తూర్‌పేటలో ధర్మరాజు-పోతరాజు ఉత్సవాలను సోమవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి కొలాం ఆదివాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఐటీడీఏ ఏపీవో ఆత్రం భాస్కర్, ఎంపీపీ పెందోర్ మోతీరాం, జడ్పీటీసీ సెడ్మాకి దుర్పతాబాయి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సంప్రదాయ వాయిద్యాలపై నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు. వాంకిడి సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కెరమెరి ఎస్ఐ విజయ్ పోలీసు బందోబస్తు నిర్వహించారు. కుమ్రం భీం మనుమడు కుమ్రం సోనేరావ్, కుమ్రం సూరు మనమడు కుమ్రం పాండు, కమిటీ చైర్మన్ సిడాం ధర్ము, కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న మహిళలు

సిర్పూర్(టీ) ఎంపీపీ సువర్ణపై అవిశ్వాసం

కాగజ్‌నగర్ ఆర్డీవో కే సురేశ్‌కు అవిశ్వాస నోటీసు అందజేస్తున్న ఎంపీటీసీలు

సిర్పూర్(టీ), ఫిబ్రవరి 5 : సిర్పూర్(టీ) ఎంపీపీ చునార్కర్ సువర్ణపై ఆరుగురు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. అవిశ్వాస తీర్మానానికి అవకాశమున్న నేపథ్యంలో కొందరు ఎంపీటీసీ సభ్యులు ఎంపీపీని దింపడానికి పావులు కదుపుతున్నారు. ఈ మేరకు ఆరుగులు ఎంపీటీసీ సభ్యులు ఈర్ల సత్యనారాయణ, సుహేల్ అహ్మద్, మంగీలాల్, ఎల్ములే సరిత, కారం శైలజ, తాహేరా బెగం అవిశ్వాస నోటిసుపై సంతకాలు చేసి సోమవారం కాగజ్‌నగర్ ఆర్డీవో కాసబోయిన సురేశ్‌కు అందజేశారు. ఈ అంశం రాజకీయ చర్చకు తెరలేపింది. మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలుండగా, ఆరుగురు ఎంపీటీలు సభ్యులు అవిశ్వాసానికి మద్దతు తెలుపుతున్నారు.

అమర సైనికుని భార్యకు చెక్కు అందజేత

చెక్కు అందజేస్తున్న జిల్లా సైనిక సంక్షేమాధికారి వెంకటేశ్వర్లు

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి సురేశ్ మండల్ ఇటీవల మరణించాడు. ఆయన భార్య తపోసే మండల్‌కు సైనిక సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రూ.2లక్ష చెక్కును సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి వెంకటేశ్వర్లు అందజేశారు. కార్యక్రమంలో డీపీఆర్వో విష్ణువర్ధన్, మాజీ సైనికులు పాల్గొన్నారు.

యోగాలో విద్యార్థినుల ప్రతిభ

బంగారు పతకం అందుకుంటున్న ధార్మిక, కాంస్య పతకం అందుకుంటున్న జాకిలిని

కౌటాల, జనవరి 5 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో కాకా మెమోరియల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన యోగా పోటీల్లో కౌటాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు బంగారు, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. 6 నుంచి 10 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు నిర్వహించిన యోగా పోటీల్లో మండల కేంద్రానికి చెందిన దాసరి ధార్మికకు బంగారు పతకం, కామ్రెజాకిలినిలకు కాంస్య పతకాలు గెలుపొందారు. జిల్లా యోగా ప్రచారక్ దాసరి వినోద్ గౌడ్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు, రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరింత ఉన్నత పతకాలను అందుకునేలా తయారు చేస్తానని ఆయన తెలిపారు. బంగారు, కాంస్య పతకాలు గెలుపొందిన విద్యార్థినులను తల్లిదండ్రులతో పాటు పలువురు అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ ,ఫిబ్రవరి 5 : మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహిస్తున్న జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 45 రోజులు బ్యూటీషన్‌లో శిక్షణ ఇచ్చేందుకు బ్యూటిషన్ కోర్స్‌లో శిక్షణ పొందిన, అనుభవజ్ఞులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు సాయంత్రం 5 గంటల లోపు మహిళా అభ్యర్థులు విద్యార్హత , శిక్షణలో పొందిన ధ్రువీకరణ పత్రాలతో జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమీకృత కలెక్టరేట్ భవనంలోని (జి -7)లో అందించాలన్నారు. వయసు 35 సంవత్సరాలలోపు ఉండాలని, స్థానిక మహిళా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు. 45 రోజులు శిక్షణ పూర్తి అయిన తర్వాత ట్రైనర్‌కు రూ .30 వేలు జీతం అందిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం పనివేళలో సంప్రదించాలని సూచించారు.

ఏరియాలో కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జీఎం పర్యటన



జీఎం సేఫ్టీ తివారీని సన్మానిస్తున్న ఏరియా ఉన్నతాధికారులు

రెబ్బెన, ఫిబ్రవరి 5 : బెల్లంపల్లి ఏరియాలో సోమవారం కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జీఎం కేజీ తివారీ పర్యటించినట్లు బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి తెలిపారు. ఏరియా పర్యటనలో భాగంగా ఖైర్‌గూడ ఓసీపీ గనిని సందర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోలేటి జీఎం కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఎస్‌వోటూ జీఎం మచ్చగిరి నరేందర్, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్‌బెహరా, డీజీఎం(ఎఫ్‌అండ్‌ఏ) రామారావు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

హత్యకేసులో ఒకరికి జైలు

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 5 : హత్య కేసులు కాగజ్‌నగర్ పట్టణంలోని సర్దార్ బస్తీకి చెందిన బావండ్లపల్లి ప్రవీణ్‌కుమార్‌కు జీవిత ఖైదు విధిస్తూ సోమవారం జిల్లా సెషన్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేశ్ తీర్పు వెల్లడించారని కాగజ్‌నగర్ టౌన్ సీఐ శంకరయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 2020లో సర్దార్ బస్తీకి జాడి జస్వంత్‌పై ప్రవీణ్‌కుమార్ హత్యాయత్నం చేశారు. ఈ మేరకు ఆయనపై కేసు నమోదు కాగా, పీపీ జగన్‌మోహన్‌రావు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. అప్పటి ఐవో సీఐ మోహన్ విచారణ జరుపగా హత్యానేరం రుజువైంది. దీంతో నేరస్తుడు ప్రవీణ్‌కుమార్‌కు జైలుశిక్షతో పాటు రూ.20వేలు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన పోలీసు అధికారులు, కోర్డు సిబ్బంది, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, ఎస్ఐ సాగర్, కాగజ్‌నగర్ సబ్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ బాబాజీ (హెడ్‌కానిస్టేబుల్)ను ఎస్పీ సురేశ్‌కుమార్ అభినందించారు.

ఓపెన్ అభ్యర్థులు గమనించాలి

రెబ్బెన, ఫిబ్రవరి 5 : ఓపెన్ పది, ఇంటర్ పరీక్ష ఫీజు గడువులోగా చెల్లించాలని రెబ్బెన హైస్కూల్ హెచ్ఎం అండ్ ఏ వన్ కో-ఆర్డినేటర్ విజయరాణి, ఏటూ కో-ఆర్డినేటర్ మేడి చరణ్‌దాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 21వ తేది వరకు రుసుం లేకుండా ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. 22 నుంచి 27వ తేదీ వరకు రూ.25, 28 నుంచి మార్చి 4వ తేదీ వరకు రూ.50రుసుంతో చెల్లించాలని ఉంటుందని వివరించారు. ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 94914 60670 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

పూలే దంపతుల విగ్రహాలు నెలకొల్పడం అభినందనీయం

మాట్లాడుతున్న మాలీ మహాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే

కెరమెరి, ఫిబ్రవరి 5 : మండలంలోని బారేమోడిలో పూలే దంపతుల ఫైబర్ విగ్రహాలను నెలకొల్పడానికి గ్రామపెద్దలు, యువకులు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులే అన్నారు. సోమవారం బారేమోడి గ్రామస్తులు, కార్యకర్తలు తలమడుగు మండలం ఖోడద్‌లో సుకుమార్ పెట్కులేను మర్యాద పూర్వకంగా కలిసి పూలే దంపతుల ఫైబర్ విగ్రహాలను ఏర్పాటు చేస్తామని, అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారన్నారు. ఈ విషయంపై మాహుర్, ఆర్ణికి చెందిన విగ్రహాల శిల్పి హర్ష వర్ధన్‌తో మాట్లాడి వారిని శిల్పి దగ్గరికి పంపించామన్నారు. పూలే దంపతుల సేవలు చిరస్మరణీయమని వారి స్ఫూర్తితో మాలీ కులస్తులు మందడుగు వేసి సామాజిక న్యాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నికోడె శ్రవణ్‌తో పాటు బారేమోడి గ్రామస్తులు, మాలీ కుల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను వేటాడితే చర్యలు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎఫ్ఆర్ఓ అప్పలకొండ

వాంకిడి, ఫిబ్రవరి 5: అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం జిల్లా ఆసిఫాబాద్(ఎఫ్ఆర్వో)అప్పలకొండ అన్నారు. మండల పరిధిలోని సవాతి దాబా గ్రామ పంచాయతీలోని గొందాపూర్‌లో సోమవారం ఎఫ్ఆర్వో ఆధ్వర్యంలో వన్యప్రాణుల సంరక్షణపై గిరిజనులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సెక్షన్ ఆఫీసర్ భగవంత్ రావు,బీట్ ఆఫీసర్ శ్రీవిద్య, బీఆర్ఎస్ మండల నాయకుడు దీపక్ ముండే, టీచర్ పుష్పలత, గ్రామ పటేల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బోనాల వేడుకలు

హత్తినిలో భీమన్న దేవుడి పట్నాలు వేసిన భక్తులు

దహెగాం,ఫిబ్రవరి 5 : మండలంలోని హత్తిని గ్రామంలో ఆదివారం రాత్రి భీమన్న దేవుడి బోనాల వేడుకలు నిర్వహించారు. భీమన్న దేవుడు,పండవ దేవతా మూర్తులను గంగ స్నానం చేయించిన అనంతరం గ్రామంలో శోభాయాత్ర నిర్వహించి ఆటపాట చేపట్టారు. భీమన్న దేవుడికి పట్నాలు వేసి అనంతరం బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో హత్తినితో పాటు పలు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా అయినం గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నఅయినం గ్రామంలో సోమవారం చిలుకల భీమన్న బోనాల వేడుకలు నిర్వహించారు.

సేవలో మేటి.. అరిగెల బ్రదర్స్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5: ప్రజలకు సేవ లందించడంలో అరిగెల బ్రదర్స్ పెట్టింది పేరని మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. మండలంలోని చిర్రకంట గ్రామానికి చెందిన 200 మంది కంటి సమస్య ఉన్న వారికి కరీంనగర్‌లో చికిత్స చేయించేందుకు ప్రత్యేక బస్సులో పంపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ హైమద్, నాయకులు పెంటయ్య, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్ యాదవ్

రాష్ట్ర స్థాయిలో రాణించాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5: రాష్ట్రస్థాయిలో రాణించి, జిల్లా పేరును నిలబెట్టాలని డీఈవో అశోక్ అన్నారు. స్థానిక మోడల్ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానం పొంది, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా పేరుని నిలపాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఖలీల్, సెక్టోరల్ అధికారి భరత్, అబిడ్ అలీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్, జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణాచారి, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, రాజేశ్ లక్ష్మణ్, స్టడీ సర్కిల్ ఇన్‌చార్జి ఊశన్న పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న జిల్లా విద్యాధికారి అశోక్

పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 5 :ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమంలో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్‌లో ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల నియామకానికి అర్హత గల అభ్యర్థుల జాబితా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి కార్యాలయ నోటీస్ బోర్డు, ఆన్‌లైన్‌లో పొందుపరిచినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరిట్ జాబితాలోని అభ్యర్థులు ఈనెల 7న 10 గంటలకు అన్ని ఒరిజినల్ పత్రాలను తీసుకొని జిల్లా కలెక్టరేట్‌లో జరుగనున్న కౌన్సెలింగ్‌కు హాజరవ్వాలని, మరిన్ని వివరాలకు కార్యాలయ నోటీసు బోర్డు, ఆన్‌లైన్‌లో www.asifabad.telangana.gov.in వెబ్ సైట్ నందు సంప్రదించాలని తెలిపారు.

విజయవంతం చేయాలి

వాంకిడి, ఫిబ్రవరి 5: జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న విస్తృత స్థాయి సమావేశానికి, మండలంలోని అని గ్రామాల పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని జడ్పీటీసీ అజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కేసీఆర్ హయాంలోనే నాగోబా ఆలయ అభివృద్ధి

ఎదులాపురం, ఫిబ్రవరి 5 : నాగోబా ఆలయ అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం రూ.9 కోట్లకు పైగా నిధులు కేటాయించిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎటువంటి అభివృద్ధి జరగడం లేదని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని బీఆర్ఎస్ నాయకుడు కొడప సోనేరావ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల ఇంద్రవెల్లిలో నిర్వహించిన సభలో సీఎం రేవంత్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులకు సంబంధించిన జీవో పత్రాలను చూపించారు. సమావేశంలో నాయకులు పరమేశ్వర్, గేడం రాము, గంగయ్య, రాజు, కొడప రాజు, కుమ్ర రాజు పాల్గొన్నారు.

పతకాలు సాధించినందుకు ఆనందం

పతకం స్వీకరిస్తున్న శ్యామల

రెబ్బెన, ఫిబ్రవరి 5 : నేషనల్ యోగా చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపి, పతకాలు సాధించడం చాలా ఆనందంగా ఉందని శ్యామల, రాజ్యలక్ష్మి తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని ఆర్యవైశ్యభవన్‌లో జరిగిన నేషనల్ యోగా చాంపియన్‌షిప్ పోటీల్లో రాజ్యలక్ష్మి(40-50 ఏండ్ల విభాగం), శ్యామల(50-60 ఏండ్ల విభాగంలో) గోల్డ్ మెడల్, ప్రసంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రోజూ యోగా సాధన చేయడంతో పోటీలు ఎక్కడ జరిగినా పాల్గొంటున్నట్లు తెలిపారు.